# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

స్రవంతి నెల తప్పినప్పటినుంచి దిగులుగా వుంటోంది. వీరేంద్ర ఆమెను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తూనే వున్నాడు. కాని ఆమె దిగులు తగ్గడం లేదు. ఆదివారమైతే మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ నుంచి రాత్రి డిన్నర్ వరకు అంతా సిటీలోనే హోటళ్లల్లో ప్లాన్ చేస్తున్నాడు. సినిమాలకు తీసుకెళ్తున్నాడు. ఆ రోజంతా హుషారుగా వున్నా మర్నాటినుంచి ఆమె మామూలుగా దిగులుగా వుంటోంది.

"ఏయ్! స్రవంతి హేపీగా వుండడానికి ప్రయత్నించు. ఈ టైమ్‌లో అలా మూడీగా, దిగులుగా వుండకూడదు. అది పుట్టబోయే బాబుమీద ప్రభావం చూపుతుంది" అన్నాడు.

## రేపటి భయం

-వాణిశ్రీ



"అబ్బే! నాకేం దిగులు లేదు" అని పేలవంగా నవ్వుతుంది స్రవంతి.

స్రవంతి బ్యాంక్‌లో జాబ్ చేస్తోంది. వీరేంద్ర సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. స్రవంతి జాబ్ చేస్తున్నదనే కట్నం గురించి ఆలోచించకుండా ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాడు వీరేంద్ర. స్రవంతికి ఆరోనెల వచ్చింది.

అప్పుడప్పుడు గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ దగ్గరికి తీసుకెళ్ళి స్రవంతిని చూపిస్తున్నాడు వీరేంద్ర.

ఈసారి ఆమె స్రవంతిని బైటకు పంపి వీరేంద్రను లోపలకు పిలిచింది.

"మిస్టర్ వీరేంద్రా! స్రవంతికి శారీరకమైన ఆరోగ్య సమస్యలు ఏవీ లేవు. కాని ఆమె ఎందుకో దిగులుపడుతోంది. ఒకసారి సైకియాట్రిస్ట్‌కి చూపిస్తే మంచిది" అన్నది. వీరేంద్ర తలవూపి బైటకు వచ్చాడు.


ఇంటికి వెళ్ళేవరకు ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు.

"డాక్టర్ ఏం చెప్పిందండీ?" అని అడిగింది స్రవంతి ఇంటికి వెళ్ళిన తర్వాత.



## అసలైన వజ్రం!

ఐశ్వర్యారాయ్ ఇటీవల వజ్రాల నగల్ని మార్కెట్‌లో రిలీజ్ చేసే కార్యక్రమానికి హాజరైంది ఐశ్వర్య. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా జీవితంలో అసలైన వజ్రం అంటే అభిషేక్. భర్తగా అతన్నుంచి నాకు లభిస్తున్న ప్రేమ చూస్తుంటే ఈ ప్రపంచంలో మరే భార్యకీ భర్త నుంచి అంత ప్రేమ దొరుకుతుందా అనిపిస్తుంది. నన్నంతగా ప్రేమిస్తాడాయన. ఇక మా అత్తామామలు నా పట్ల చూపించే అనురాగం మాటల్లో చెప్పలేను' అంటూ భర్త, అత్తామామల్ని తెగ పొగిడేసింది.




వీరేంద్ర నవ్వి "మామూలే! నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమన్నారు. పళ్ళు, పాలు, కూరగాయలు తినేట్లు చూడమన్నారు" అన్నాడు.

స్రవంతి తల అడ్డంగా వూపింది.

"అవన్నీ నాకు ఎప్పుడూ చెప్పేవే! ప్రత్యేకంగా పిలిచి మీకు అవే విషయాలు ఎందుకు చెప్తుంది. అంతకుమించి ఏదో వుంది" అన్నది.

"అంతకుమించి చెప్పడానికి ఏం వుంటుంది? నీ ఆరోగ్యం నీకు తెలుస్తూనే వుంటుందిగా!" అన్నాడు తేలిగ్గా.

స్రవంతి అతని మాటలు నమ్మలేదని ఆమె చూపులే చెప్తున్నాయి.

"ఏం లేదోయ్! నువ్వు లేనిపోని అనుమానాలు పెట్టుకోకు" అని నవ్వాడు.

***

ఒకవారం రోజులు గడిచిన తర్వాత స్రవంతిని ఆఫీసు నుంచి తీసుకొస్తూ డాక్టర్ సుస్మిత క్లినిక్‌కి తీసుకెళ్ళాడు వీరేంద్ర. డాక్టర్ సుస్మిత సైకియాట్రిస్ట్. స్రవంతి ఆశ్చర్యపోయింది.

"ఇక్కడికెందుకు తీసుకొచ్చారు?" అని ప్రశ్నించింది.

"ఏం లేదు. నువ్వెందుకో దిగులుగా వుంటున్నావు. ఈ డాక్టర్ మంచి మందులు ఇస్తుందేమోనని" అన్నాడు వీరేంద్ర.

డాక్టర్ సుస్మిత, స్రవంతిని కుశల ప్రశ్నలు వేసి, ఆరోగ్యం ఎలా వుందో తెలుసుకుంది.

"స్రవంతీ! మీకు జాబ్ చెయ్యడం ఇష్టం లేదా?" అని ప్రశ్నించింది డాక్టర్ సుస్మిత.

స్రవంతి వులిక్కిపడింది.

"ఎందుకలా అడుగుతున్నారు? నేను జాబ్ చెయ్యాలనే కోరికతోనే ఎగ్జామ్ రాసి సెలక్షన్‌లో ఎంపికయ్యాను. ఇష్టపూర్వకంగానే జాబ్ చేస్తున్నాను. నేను మంచి వర్కర్‌నని మా బ్యాంక్‌లో అందరికీ తెలుసు. నాకు ఉద్యోగంలో విసుగనేది అనిపించలేదు" చెప్పింది స్రవంతి.

తల వూపింది డాక్టర్ సుస్మిత.

"మీరు, మీ హజ్బెండ్ ఇద్దరూ జాబ్స్ చేస్తున్నారు కదా! రేపు బాబు పుడితే ఎలా మేనేజ్ చేస్తారు?" అడిగింది డాక్టర్.

స్రవంతి పేలవంగా నవ్వింది.

"అందరిలాగే"

"అంటే?"

"ఆఫీసుకి వెళ్ళేటప్పుడు క్రెచ్‌లో వేసి వెళ్తాం. వచ్చేటప్పుడు తెచ్చుకుంటాం"

"అలా చేస్తున్న వాళ్ళంతా హేపీగా వున్నారా? ఐ మీన్ క్రెచ్‌లో వుంచిన పిల్లలు హాయిగా ఆడుకుంటూ, ఆరోగ్యంగా వుంటున్నారా? పేరెంట్స్ సంతృప్తిగా వుంటున్నారా?"

స్రవంతి ముఖం మ్లానమైంది. దిగులు ఆవరించుకుంది.

"అక్కడ పిల్లల్ని వదిలి వెళ్ళిన వాళ్ళు హేపీగా వుంటారని చెప్పలేం. ఎందుకంటే నోరులేని పసిపిల్లలు. తమకి బాధ కలిగినా, ఆకలి వేసినా చెప్పలేరు. కేవలం ఏడుస్తారు. ఎందుకు ఏడుస్తున్నారో తెలుసుకుని సపర్యలు చెయ్యాలి. కాని అక్కడి ఆయాలు అంత శ్రద్ధగా చేస్తారని అనుకోలేం?"

"క్రెచ్‌లలో ఆయాల, లేదా నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ఎవ్వరైనా పిల్లలు ఇబ్బందిపడినట్లుగా మీ దృష్టికి వచ్చిందా?"

"ఎక్కడో ఎందుకు? మా అపార్ట్‌మెంట్‌లోనే సంవత్సరం బాబు కిషోర్ అన్యాయంగా చనిపోయాడు"

స్రవంతి కళ్ళల్లో నీళ్ళూరాయి.

"అయ్యో?"

"యస్ డాక్టర్! పిల్లవాడు ఎందుకు ఏడుస్తున్నాడో తెలుసుకోకుండా ఆహారం మాత్రమే ఇస్తూ వచ్చారు. కాని జరిగింది ఏమిటంటే ఆ బాబుకి అజీర్తి చేసింది. విరోచనం కావడం లేదు. ఆ సంగతి వుద్యోగానికి వెళ్ళే హడావుడిలో తల్లి కూడా గమనించడం లేదు. పొట్ట వుబ్బిపోయింది"

స్రవంతి ఏడుపు ఆపుకుంది.

"ప్లీజ్ రిలాక్స్" అనునయంగా అన్నది డాక్టర్ సుస్మిత.

★★★

"మిస్టర్ వీరేంద్రా మీ మిసెస్ దిగులు పడుతున్నది తన ఆరోగ్యం గురించి గాని, ప్రసవం ఎట్లా అవుతుందో అనే భయం వల్లగాని కాదు. ఆమెకు రేపటి భయం" అన్నది డాక్టర్ సుస్మిత.

"రేపటి భయమా?"

"యస్. బాబు పుట్టిన తర్వాత తను క్రెచ్‌లో వదిలి వెళ్ళాలి. వాళ్ళు సరిగా చూడకపోతే బాబుకి ఏమైనా అవుతుందేమోననే ఆందోళన" అంటూ వాళ్ళుంటున్న అపార్ట్‌మెంట్‌లో సంవత్సరం వయసున్న బాబు చనిపోవడం ఆమెను కలచి వేసిన విషయం చెప్పింది.

వీరేంద్ర అర్థమైనట్లు తల వూపాడు.

"పెద్దవాళ్ళు ఇంట్లో లేకుండా భార్యాభర్తలు జాబ్స్ చేస్తున్న పరిస్థితుల్లో తల్లికి వత్తిడి వుండడం సహజం" చెప్పింది డాక్టర్ సుస్మిత.

"స్రవంతితో జాబ్ మాన్పించేయమంటారా?" అడిగాడు వీరేంద్ర.

"అది మీ ఇష్టం. మీకు ఆమె సంపాదనతో అవసరం లేదనుకున్నప్పుడు నిరభ్యంతరంగా జాబ్ మాన్పించి వేయవచ్చు. లేదా పెద్దవాళ్ళను ఇంట్లో తెచ్చిపెట్టుకుని ఇద్దరూ జాబ్ చేసుకోవచ్చు. పోనీ కొన్నాళ్ళు సెలవులో వుండి బాబుకి స్కూల్‌కెళ్ళే వయసు వరకు ఇంట్లో వుండి తర్వాత జాబ్‌లోకి వెళ్ళవచ్చు" వీరేంద్ర ఆలోచనలో పడిపోయాడు.

★★★

స్రవంతి ప్రసవానికి పుట్టింటికి వెళ్ళింది. ఆమెకు బాబు పుట్టిన ఫోన్ కాల్ అందుకుని వెళ్ళాడు వీరేంద్ర. కొడుకుని చూసి చాలా సంతోషించాడు.

"మూడో నెల వచ్చాక అమ్మ వచ్చి వదిలి పెడతానని అంటున్నదండీ" అన్నది స్రవంతి బారసాల రోజున.

"నో..నో! నువ్వు అప్పుడే రావడం ఎందుకు? బాబుకి ఐదోనెల వచ్చాక రావొచ్చు" అన్నాడు వీరేంద్ర.

"మరి నా సెలవు?" ఆశ్చర్యంగా అడిగింది స్రవంతి.

"నీకు ఐదు నెలలు కాదు. ఐదు సంవత్సరాలు సెలవు గ్రాంట్ చేస్తున్నా!" అని నవ్వాడు.

స్రవంతి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"ఔనోయ్! బాబు స్కూలుకెళ్ళేవరకు నీకు జాబ్ లేదు. వాడి ఆలనాపాలన అనేదే నీకు ఫుల్‌టైమ్ జాబ్. ఆ తర్వాత నీకు ఇంట్లో బోర్ కొడుతోంది అంటేనే జాబ్" అన్నాడు వీరేంద్ర నవ్వుతూ.

"రియల్లీ!" అంటూ వీరేంద్రని అమాంతం కౌగిలించుకుని ముద్దులు కురిపించింది స్రవంతి. ఆమెకు చాలా సంతోషంగా వుంది.

గాలిలో తేలిపోతున్న అనుభూతి కలుగుతోంది. గుండెల్లో భారమంతా దిగిపోయినట్లు వూపిరి పీల్చుకుంది.

"నా మీద నీకు పూర్తిగా నమ్మకం లేదోయ్!" అన్నాడు వీరేంద్ర.

"ఎందుకలా అంటున్నారు?" అడిగింది స్రవంతి.

"లేకపోతే నీ మనసులో భయాన్ని నాకు చెప్పుకోకుండా దిగులుపడిపోయావు. ఆఖరికి సైకియాటిస్ట్ ద్వారా నేను తెలుసుకోవలసి వచ్చింది" అన్నాడు నిష్ఠూరంగా.

"ఔనండీ! ఏదో మొహమాటం. మీరు నా జాబ్ చూసే కట్నం గురించి ఆలోచించకుండా పెళ్ళిచేసుకున్నారని అందరూ అన్నారు. మరి ఇప్పుడు పిల్లల పెంపకం గురించి జాబ్ మానేస్తే ఎలా? అనేది నా సందేహం. మీకు నేను జాబ్ మానేయడం ఇష్టం వుండదని...!"

"ఆ ఆలోచనతోనే దిగులుపడ్డావు. రేపటి భయంతో కుమిలిపోయావు. పిచ్చిదానా! పిల్లలకంటే డబ్బు ఎక్కువ కాదు. మన సంసారం హాయిగా సాగడానికి నా జాబ్ చాలు. ఏమంటావు?" అన్నాడు వీరేంద్ర.

మరొకమారు స్రవంతి, వీరేంద్రని తన కౌగిలిలో వుక్కిరిబిక్కిరి చేసింది.

★

## మనసున్న దొంగ

జర్మనీలో తమ కారుని బయట పార్కు చేసి కారు తాళం చెవులు అలాగే వదిలేసి ఓ దంపతులు చెరో పనిమీద వెళ్లారు. తిరిగి వచ్చి చూసుకుంటే కారు మాయమైంది. నలభైమంది పోలీసులు హెలికాప్టర్‌లో ఆ కారు కోసం వెదకసాగారు. తరువాత కాసేపటికి ఎవరో ఫలానా చోట కారు కనిపించిందని ఫోన్ చేసారు. వాళ్లు వెళ్లి చూస్తే చెక్కుచెదరని ఆ కారు వెనుక సీట్లో వాళ్ల ఏడాదిన్నర పిల్లాడు నిద్రపోతూ కనిపించాడు. బహుశా కారు దొంగ కూడా తరువాత పిల్లవాడ్ని చూసి మనస్సు కరిగి కారుని జాగ్రత్తగా వదిలి పెట్టి పోయాడని వాళ్లు గ్రహించారు.

## అమ్మాయిలూ జాగ్రత్త!

ముంబైలోని ఒక స్టోర్ క్యాబిన్‌లో ఒక అమ్మాయి బట్టలు మార్చుకుంటూ ఉండగా ఒకతను తొంగి చూస్తూ దొరికిపోయాడు. ఆమధ్య చండీఘర్‌లో గాయకుడు గురుసేవక్‌మాన్ తన ఫ్రెండ్స్‌తో కలసి లేడీస్ టాయ్‌లెట్‌లో ఒక అమ్మాయికి ఫోటో తీస్తూ పట్టుబడ్డాడు. ముంబాయిలోనే మరో మాల్‌లో ఓ సేల్స్‌మాన్ ఛేంజింగ్ రూమ్‌లోకి తొంగి చూస్తుంటే మరో సేల్స్‌గర్ల్ ఫిర్యాదు చేసింది. ఛేంజింగ్ రూమ్స్‌కి ఎలాంటి కంతలు లేకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యందే. అయినా పీపింగ్‌టామ్స్ పొంచి ఉంటారు కనుక అమ్మాయిలు తమ జాగ్రత్తలో తాముండాలి.

-తటవర్తి

